## ఎన్మనబెట్లలో ఇందిరమ్మ ఇండ్లకు

# శ్రీకారం..

### మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా భూమి పూజ



కొల్లాపూర్ మార్చి 5 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామంలో పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసే చారిత్రాత్మక అడుగుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఎక్సైజ్ పర్యటక టూరిజం శాఖ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు. ఇందిరమ్మ గింజల లబ్ధిదారులకు స్వయంగా మంత్రి భూమి పూజ చేయడం ద్వారా ప్రభుత్వం పేదల పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు.

-మిగతా 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, మార్చి 6, 2026
పేజీలు: 5







### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా

# అమలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ : మార్చ్ 05ప్రజా జ్యోతి
మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలుపై గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ హాల్లో జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,అదనపు కలెక్టర్ జీ.వి శ్యామ్ ప్రసాద్ లాల్ తో పాటు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు

-మిగతా 2లో..



## నల్ల మట్టి దళారుల

# మాఫియా

### -400 ట్రిప్పుల నల్ల మట్టినిఇటుక బట్టీలకు తరలింపు
### -పంట పొలాలలో సారవంతం తగ్గుతుందని
### -ఎర్రగట్టు బొల్లారం గ్రామ రైతుల ఆవేదనలు
### -మా భూములు మాకు ఇవ్వండి.. మా మట్టిని మా భూములలో కలపండి

కొల్లాపూర్ మార్చి 5 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మండలం ఎల్లూరు దగ్గర ఉన్న కె.ఎల్.ఐ ప్రాజెక్టు కట్టకు ఎర్రగట్టు బొల్లారం గ్రామ రైతుల పొలాల నుండి మంచాలకట్ట గ్రామ రైతుల పొలాల నుండి అంజనగిరి గ్రామ రైతుల పొలాల నుండి ప్రాజెక్టు కట్టకు వాడిన నల్ల మట్టి, ప్రాజెక్టు కట్టకు వాడంగా మిగిలి ఉన్న నల్ల మట్టి. ఇట్టి మట్టిని జెసిపి టిప్పర్లతోకొల్లాపూర్కు తరలిస్తున్న దళారులు, నల్ల మట్టిని ఇటుక బట్టీలకు వాడుకుంటున్నారని ఎర్రగట్టు బొల్లారం గ్రామ రైతులువివరిస్తున్నారు,గతంలో నల్ల మట్టి విషయంలో ఎర్రగట్టు బొల్లారం గ్రామ ప్రజలకు అంజనగిరి గ్రామ ప్రజలకు మంచాలకట్ట గ్రామ ప్రజలకు నష్టపరిహారాలు కట్టిస్తామని



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

చేపట్టి విజయవంతం చేయడం జరిగిందని,గ్రామాలు,పట్టణాల్లో ప్రజలకు లబ్ది చేకూర్చిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారికిఅభివృద్ధి,సంక్షేమ పథకాలు అందేలా చేయడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యమనికలెక్టర్ తెలిపారు.మార్చి 6 నుండి ప్రారంభమయ్యే కార్యక్రమంలో జిల్లా,మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత,ఫైళ్ళ క్లియరెన్స్,ఆరోగ్యం, అరైవ్అలైవ్,సంక్షేమం,పిల్లల భద్రత,వ్యవసాయం, విద్య,యువత,క్రీడలు,మహిళలు,పర్యావరణంవంటి ప్రభుత్వ రంగాలకు సంబంధించిన 10 థీమ్ లు ఉంటాయని,ఆ థీమ్ కు నోడల్ అధికారులనునియమించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేసి పనిచేయక ముందు,పని చేశాక జరిగిన కార్యక్రమ ఫొటోలు, వీడియోలతో డాక్యుమెంటేషన్ చేయాలని రోజు వారీ కార్యక్రమాలను నివేదిక రూపకంలోఅందజేయాల్సి ఉంటుందన్నారు.మార్చి 6 నుండి 15 వరకు పరిశుభ్రత,ఫైళ్ళ క్లియరెన్స్ అనే థీమ్ ఉంటుందని,మార్చి 6న, అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమ ప్రారంభోత్సవం నిర్వహించాలని ఆదేశించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు కలిసి ర్యాలీ నిర్వహించి, పారిశుధ్యం కొరకు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించాలని,అదేవిధంగా మార్చి 15 వరకు ఆయా కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైళ్లు యుద్ధ ప్రాతిపదికన క్లియర్ చేసి సంబంధిత లబ్ధిదారులకు సమాచారం వెళ్ళే విధంగా చూడాలన్నారు.తమ తమ కార్యాలయాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా చేపట్టే ప్రతి పని ప్రజలకు స్పష్టంగా కనిపించాలని చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని,ఎవరైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా అధికారులతో పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి నాగర్ కర్నూల్ జిల్లాను డ్రస్సు రైతు జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు.

జడ్పీ సి.ఈ.ఓ దేవ సహాయం,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నల్ల మట్టి దళారుల

# మాఫియా

కంపెనీ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు భరోసా ఇచ్చారు, అందులో భాగంగా రెండు గ్రామాలకు నష్టపరిహారం చెల్లించారు ఒకటి అంజనగిరి గ్రామం రెండు మంచాలకట్ట గ్రామ రైతులకు నష్టపరిహారాలు చెల్లించారు, కానీ ఇక్కడ ఎర్రగట్టు బొల్లారం గ్రామ రైతులకు నష్టపరిహారం కంపెనీ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు నష్టపరిహారం ఇవ్వలేదని రైతుల ఆవేదనలు. అనంతరం ఎర్రగట్టు బొల్లారం గ్రామ రైతుల పొలాల నుంచి ప్రాజెక్టు కట్టకు మట్టిని వాడారు అప్పుడు రైతులం అడ్డుపడగా ప్రాజెక్ట కాంట్రాక్టర్లు రైతులకు ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం కట్టిస్తామని అలాగే గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనము కట్టిస్తామని కంపెనీ కాంట్రాక్టర్లు ఒప్పందాలు రైతుల దగ్గర చేసుకున్నారు.అట్టి డబ్బులు నాటి నుండి నేటి వరకు ఇవ్వలేదు, మేము కంపెనీ కాంట్రాక్టర్లుకు పలుసార్లు అడిగినాము కాంట్రాక్టర్లు మీ డబ్బులు మీకు కచ్చితంగా ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా ప్రాజెక్టు కట్ట పని ముగించుకుని మాకు తెలవకుండా వెళ్ళిపోయారు, అనంతరం ప్రాజెక్టు కట్ట పూర్తి అయిన తర్వాత మా గ్రామ శివారులో మిగిలి ఉన్న నల్ల మట్టి. అనంతరం ఈ మట్టిని అంజనగిరి గ్రామానికి చెందిన మంత్రి హంచరుడు పెద్దమనిషి ఎర్రగట్టు బొల్లారం గ్రామానికి చెందిన మంత్రి అనుచరుడు పెద్దమనిషి ఇద్దరు కలిసి కాంట్రాక్టర్లతో కుమ్మకై ఒప్పందం చేసుకొని కొల్లాపూర్లో ఇటుక బట్టీలకు జెసిబి టిప్పర్లతో నల్ల మట్టిని తరలిస్తున్నారని గ్రామ రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. అనంతరం నల్లమట్టి విషయం పైన కొల్లాపూర్ పోలీస్ స్టేషన్కు వెళ్ళాము. ఎక్కడ ఎస్సై నల్ల మట్టిని ఆపడానికి మీ దగ్గర సాక్షాలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు, మా దగ్గర సాక్షాలు లేవు సార్ అని చెప్పాము అయితే ఎస్సై సమాధానం అది కంపెనీ వాళ్లకు సంబంధం మీకు ఏం సంబంధం అని ఎస్సై మాతో వివరించారు, అనంతరం మాకు కాంట్రాక్టర్లతో గతంలో నష్ట పరిహారాల ఒప్పందాలు ఉన్నాయ. కానీ నాటినుండి నేటి వరకు మాకు ఒక్క రూపాయి కూడా కంపెనీ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు ఇవ్వలేదని రైతులు ఆవేదనలు వ్యక్తం, ఇప్పుడు ప్రాజెక్టు కట్టకు వాడిన మట్టి మిగిలి ఉండడంతో మేము పలుసార్లు కాంట్రాక్టర్లతో మాట్లాడే మా పొలాలకు ఇక్కడ ఉన్న మట్టిని కొట్టుకుంటామని మాట్లాడితే కాంట్రాక్టర్లు సరే అలాగే తీసుకువెళ్లండి అని చెప్పి మళ్ళీ మాకు తెలవకుండానే కొల్లాపూర్ కు నల్ల మట్టిని జెసిపి టిప్పర్లతో మంత్రి అనుచరులు తరలిస్తున్నారు,మా పొలాల దగ్గర నుండి తీసుకువచ్చి నల్ల మట్టిని మళ్లీ మేము పొలాలకు కొట్టుకుంటామని ఎన్నోసార్లు కాంట్రాక్టర్లకు చెప్పుకున్నాం.వాళ్లు సరే అన్నారు ఆ లోపలనే రాజకీయ నాయకుల అండదండలతో అంజనగిరి పెద్దమనిషి ఎర్రగట్టు బొల్లారం పెద్ద పెద్దమనిషి ఇద్దరు కలిసి కొల్లాపూర్ ఇటుక బట్టి ఓనర్లతో కుమ్మకై ఇక్కడి నుండి నల్ల మట్టిని నాలుగు రోజుల నుండి 400 ట్రిప్పుల నల్ల మట్టిని కొల్లాపూర్ కు తరలించారు.అనంతరం కే.ఎల్.ఐ.ప్రాజెక్టు కొరకు మా భూములను సర్వస్వం కోల్పోయాము,మా భూములలో నువ్వులు శనిగలు బుడ్డలు కందులు పెసర్లు కొర్రలు ఆర్కలు మినుములు ఇలాంటి ధాన్యాలను పొలాల వేస్తే పండే భూములు అలాంటి భూములను ప్రాజెక్టు కట్టకు వదిలేసావు ,ఇప్పటికైనా గతంలో మాకు కాంట్రాక్టర్లు దగ్గర నుంచి ఒప్పందం చేసిన ఐదు లక్షల రూపాయలను ఎర్రగట్టు బొల్లారం గ్రామ రైతులకు ఇప్పిస్తారని రాష్ట్ర మంత్రికి ప్రభుత్వానికి రైతుల గోడు విన్నపించుకున్నారు.

# వరుస దొంగతనాల కేసులలో ఆరుగురు నిందితులు అరెస్ట్

**ఆరు లక్షల రూపాయలు ఒక కారు ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం**

కల్వకుర్తి,మార్చ్ 5 (ప్రజా జ్యోతి):
వరుస దొంగతనాల కేసులలో ఆరుగురు నిందితులు అరెస్ట్ చేశామని కల్వకుర్తి డి.ఎస్.పి సైరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వరస దొంగతనాలకు పాల్పడుతున్న
వారి నుండి ఆరు లక్షల రూపాయల నగదు, సెల్ ఫోన్ లు స్వాధీనం.నాగర్ కర్నూలు జిల్లా,లోని వివిధ మండలాలలో మధ్యాహ్న పూట రెక్కి నిర్వహించి ఎవరూ లేని సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను ఎంచుకొని తాళాలు పగలగొట్టి బీరువాలలో ఉన్న నగదు, బంగారాన్ని ఎత్తుకెళ్లే దొంగల ముఠా ఆరుగురిని కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, మండలాల పోలీసులు పట్టుకున్నారు. కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొలుకులపల్లి నాగేష్, పుట్ట వెంకటయ్య, కుంచపు సైదులు, వెల్దండ మండలం గుండాల గ్రామానికి చెందిన చెందిన పెరుమాళ్ళ రామస్వామి, దొడ్డి యాదయ్య, ఎనుముల జంగయ్య మొత్తం ఆరుగురు కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఈజీ మనీ కోసం దొంగతనాలు చేయడం ప్రారంభించారు. వంగూరు మండలం సర్వారెడ్డిపల్లికి చెందిన చిన్న పుల్లయ్య ఇంట్లో అర తులం బంగారం నాలుగు లక్షల పదివేల రూపాయల నగదు, అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన రెడ్డి మోని సైదులు ఇంట్లో 5, 80, 000 నగదు ఆరున్నర తులాల బంగారం, నాగర్ కర్నూల్ పట్టణం ఈశ్వర్ కాలనీకి చెందిన చంద్రకళ ఇంట్లో నాలుగు తులాల బంగారం, కల్వకుర్తి పట్టణం పిరిమేరి తిరుపతమ్మ ఇంటిలో మూడు తులాల బంగారం దొంగతనం చేసి ఎత్తుకెళ్లారు. దొంగలు తాళాలు వేసిన ఇండ్లను, ఇంట్లో ఒంటరిగా ఉన్న స్త్రీలను ఎంచుకొని దొంగతనాలకు తెగించారు. వెల్దండ సీఐ, వంగూరు ఎస్సై తమ సిబ్బందితో కలిసి వంగూరు మండలం శ్రీశైలం క్రాస్ రోడ్డు దాబా దగ్గర అనుమానితులుగా ఉన్న దొంగలను పట్టుకొని విచారించి. వారి దగ్గర నుండి ఆరు లక్షల నగదు,కారు, 6 మొబైల్ ఫోన్లు ఒక ఐరన్ రాడ్, ఒక స్క్రూ డ్రైవర్ స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించామని డి. ఎస్. పి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సిఐ రఘువీర్ రెడ్డి, వంగూర్ ఎస్సై మహేష్ గౌడ్, పోలీస్ సిబ్బంది అంజి, హరి, చిరంజీవి, రవీందర్ గౌడ్, ఉన్నారు.




# ఎన్మనబెట్లలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం..

మంత్రి మాట్లాడుతూ.ఆడంబరాల కోసం అప్పులు చేయొద్దు ఉన్నంతలో గూడు నిర్మించుకుని కుటుంబ భవిష్యత్తు ను కాపాడుకోవాలి అంటూ మంత్రి గారు లబ్దిదారులకు మార్గదర్శక సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకల నాగరాజ. మాజీ ఎంపీపీ నిరంజన్ రావు, మాజీ సర్పంచ్ పాశం నాగరాజు, ఉమాదేవి డిష్ సురేష్ రావు,వార్డు మెంబర్ లు పాశం శ్రీలత శ్రీను,మారెడి పద్మమ్మ, ఉల్లంగొండ్ల సుజాత ,చిన్న రాముడు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు.మాజీ జెడ్పిటిసి హన్మంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత అధికారులు. ఎంపీడీవో వెంకట్రావు. హౌసింగ్ ఏ.ఈ వెంకటేష్. గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



నాగర్ కర్నూల్ : మార్చ్ 05ప్రజా జ్యోతి
నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జిల్లా పరిషత్ సీఈవో,ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ దేవ సహాయం నుంచి బాధ్యతలను స్వీకరించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు,ముఖ్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగాజిల్లాలో గ్రామీణాభివృద్ధి,మౌలిక వసతుల మెరుగుదల,సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషించాలని ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా అధికారులు,వివిధ శాఖల అది కారులు,అదనపు కలెక్టర్ జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ నాయకత్వంలో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా కొనసాగేందుకు అధికారులతో సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అదనపు కలెక్టర్ తెలిపారు.కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ కు చెందిన శ్యాం ప్రసాద్ లాల్ మహాత్మా జ్యోతిబా పూలే విద్యాసంస్థల జాయింట్ సెక్రెటరీగా విధులునిర్వహించారు.

## ఆటోలకు ట్రాఫిక్ పీఎస్ నంబర్ల కేటాయింపు

మహబూబ్‌నగర్, మార్చి 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేయడంతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆటోలకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నంబర్ల కేటాయింపు కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు చేపట్టారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలో ట్రాఫిక్ పీఎస్ నంబర్ లేకుండా తిరుగుతున్న ఆటోలను గుర్తించి వాటిలో 32 ఆటోలకు కొత్తగా నంబర్లు కేటాయించారు. ఇప్పటివరకు మహబూబ్‌నగర్ పట్టణంలో మొత్తం 6,464 ఆటోలకు ట్రాఫిక్ పీఎస్ నంబర్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో నడిచే ప్రతి ఆటోకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ ట్రాఫిక్ నంబర్ల ఆధారంగా గతంలో కొన్ని కేసులను కూడా పోలీసులు చేధించినట్లు తెలిపారు. ప్రమాదాలు లేదా నేర సంఘటనలు జరిగినప్పుడు వాహన వివరాలను త్వరగా గుర్తించడానికి ఈ నంబర్లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ తమ వాహనాలపై ట్రాఫిక్ పీఎస్ నంబర్ స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.



## ప్రభుత్వాలు మారిన మంత్రులు మారిన ఎమ్మెల్యేలు మారిన

# శ్రీశైలం నిర్వాసితుల బతుకులు మారలే

-బంగారం లాంటి భూములు, ఇండ్లను సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులు

-ఎలక్షన్లో వచ్చినప్పుడు మాత్రమే 98 జీవో ఉద్యోగాలు ఇస్తామని చెప్పే దొంగ డేరా బాబాలు

-నాటి నుండి నేటి వరకు 98 జీవో నిర్వాసితులకు ఉద్యోగాలు శూన్యం







**కొల్లాపూర్ మార్చి 5 ప్రజా జ్యోతి**

భారతదేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు 98 జీవో నిర్వాసితులకు మాత్రం 50 సంవత్సరాల దాటిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగం లేదు నష్టపరిహారం లేదు ప్రభుత్వాలు మారిన మంత్రులు మారిన ఎమ్మెల్యేలు మారిన శ్రీశైలం నిర్వాసితుల 98 జీవో బాధితుల బతుకులు మాత్రం నాటి నుండి నేటి వరకు మార్చిన నాథుడే లేడు, మా భూములలో పంటలు వేస్తే పండేవి నువ్వులు ఆర్కలు కొర్రలు జొన్నలు మినుములు పల్లీలు శనిగలు ఇలా అనేక రకాల పంటలను మా పంట పొలాలలో పండేటివి బంగారం లాంటి భూములను ఇండ్లను సర్వస్వం శ్రీశైలం ఆనకట్ట డ్యామ్ నిర్మాణం కొరకు కోల్పోయాం. ప్రభుత్వాలు నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని నష్టపరిహారాలు కల్పిస్తామని లేనిపోని మాయమాటలు చెప్పి ఆశలు పెట్టి నష్టపరిహారం ఉద్యోగాలు వస్తావని ఎదురుచూసిన 98 జీవో నిర్వాసితుల బతుకులు రోజురోజుకు నేలకు రాలిపోతున్నాయి దీనికి కారణం ప్రభుత్వాలు కాదా, తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ రాజకీయాలను 30 సంవత్సరాలుగా శాసిస్తున్నారు, ఈ 30 సంవత్సరాల పరిపాలన కాలంలో ఏ ఒక్కరోజైనా 98 జీవో బాధితుల పైన అసెంబ్లీలో మాట్లాడాలని రవ్వంతైనా ఆలోచన రాలేదు ఎందుకు, బడుగు బలహీన వర్గాల జాతి మీద మీకు ఇంత కక్ష సాధింపులు ఎందుకు. ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ నాయకులు శ్రీశైలం నిర్వాసితులను ఇండ్ల దగ్గరికి వచ్చి మీకు ఉద్యోగాలు ఇప్పిస్తాము నష్ట పరిహారం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ఈరోజు మాటలు మారుస్తున్న డేరా బాబాలు. చివరికి నిర్వాసితులు ప్రాణాలు కోల్పోతుంటే వయసు అయిపోతున్న నిర్వాసితుల జీవనోపాధి స్థితిగతులు రోజురోజుకు దిగజారుతున్న రవ్వంతైన ఆలోచన చేయని ప్రభుత్వాలు, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న బడుగు వర్గాల 98 నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిలబడవు లేక పోతుందని రాష్ట్ర ప్రభుత్వంపై 98 జీవో బాధితులు ధ్వజమెత్తారు. కొద్ది నెలల క్రిందట జటప్రోలు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఓపెనింగ్ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా బహిరంగ సభలో శ్రీశైలం నీటిముంపు గ్రామాల 98 జీవో బాధితులకు కచ్చితంగా ఉద్యోగాలు ఇస్తాము నష్టపరిహారాలు అందిస్తామని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు, అందులో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గారి నివాసము దగ్గర శ్రీశైలం 98 జీవో బాధితులు పలుసార్లు కలవడం జరిగింది. ఆయన మీకు మూడు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి తక్షణమే వయసు ఉన్న వారికి ఉద్యోగాలు, వయసు అయిపోయిన వారికి నష్టపరిహారాల కింద 25 లక్షల రూపాయలు గవర్నమెంట్ తో మాట్లాడి మీకు ఇప్పిస్తాను అని మాట ఇచ్చారు ఆ మాట కాకులు ఎత్తుకుపోయినాయా, అనంతరం శ్రీశైలం 98 జీవో నిర్వాసితులు అనేక ధర్నాలు చేసినప్పుడు మాపైన కేసులు పెట్టిన 98 జీవో బాధితులకు న్యాయం జరగాలని నాటి నుండి నేటి వరకు పోరాటాలు చేస్తూనే ఉన్నాను ఈతంగమంతా వస్తున్న పోతున్న రాజకీయ నాయకులకు ప్రభుత్వాలకు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం అయినా మా పైన రవ్వంత ఆలోచన కూడా చేసే ప్రభుత్వాలలో ఉండే నాధుడే లేడా 98 జీవో నిర్వసితుల బతుకులు మారవా మార్చే నాధుడే లేడా. ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు 98 జీవో బాధితుల సమస్యలను పరిష్కరించి మాకు తగు న్యాయం చేస్తారని ప్రభుత్వానికి శ్రీశైలం నిర్వాసితుల 98 జీవో బాధితుల గోడు తెలుపుకుంటున్నాం.

## బీజేపీ కార్యాలయంలో మోర్చా జిల్లా అధ్యక్షుల నియామకం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి):**
వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ వివిధ మోర్చాలకు జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నల్లపోతుల అరవింద్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా గుండెమోని కవిత యాదవ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గంధం ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా కొమ్ము శ్రీనివాసులు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా కేతావత్ రవి నాయక్‌లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆర్. పురుషోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, జిల్లా కోశాధికారి కుమారస్వామి, కార్యాలయ కార్యదర్శి ఆగపోగు కుమార్, పార్లమెంట్ మాజీ ఫుల్ టైమర్ కేతూరి బుడ్డన్న, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా విద్యా కమిషన్ నివేదిక

**-పి ఆర్ టి యు మహిళా అధ్యక్షురాలు పుష్పవతి**



నాగర్ కర్నూల్ :
మార్చ్ 05(ప్రజా జ్యోతి)
తెలంగాణ విద్యా కమిషన్ చేసిన సూచనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిఆర్టియు తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పవతి,జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డితెలిపారు.గౌరవ అధ్యక్షుడు అమర్ సింహా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,సోషల్మీడియాకన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ లు సంయుక్తంగాగురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలోవెల్లడించారు.భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని, సమాజ నిర్మాణంలో వారి సేవలు ఎంతో అమూల్యమని ఉపాధ్యాయులకిచ్చే వేతనం దేశ భవిష్యత్తుకు పెట్టుబడిగా భావించాలని మానవ వనరులను తయారు చేసే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని,తెలంగాణ విద్యా విధానం--2026 పేరుతో విద్యా కమిషన్ సమర్పించిన నివేదిక రాష్ట్ర విద్యాఅభ్రగతికి కొత్త దిశానిర్దేశం చేయాల్సి ఉన్నప్పటికీ,అందులో ఉపాధ్యాయుల వేతనాలు, ప్రమోషన్లు,నియామకాలపై చేసిన వ్యాఖ్యలు ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని,విద్యా గణాంకాల ఆధారంగా మదింపు చేయడంతో విద్యారంగంలో అనారోగ్యకరమైన పోటీ పరిస్థితులు ఏర్పడతాయని ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడుకనీసం నలుగురు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే రవాణా సౌకర్యం,డిజిటల్ విద్య,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారితవిద్య,పాఠశాలల్లో మౌలిక వసతులు,వృత్తి విద్య,క్రీడా విద్యా అంశాలను బలోపేతం చేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా విద్యా విధానం ఉండాలని కోరారు.అదేవిధంగా రాబోయే నియామకాలలో కాంట్రాక్ట్ విధానం తీసుకురావడం,అప్రెంటిషిప్ ను కొనసాగించడం,రెగ్యులర్ నియామకాల తగ్గింపువంటి అంశాలు నిరుద్యోగ యువతను మరియు ఉపాధ్యాయులను అవమానించేలా ఉన్నాయని, విద్యా కమిషన్ నివేదికలోని అంశాలను వెంటనే సవరిస్తూ,విద్యారంగ నిపుణుల సూచనలను తీసుకొని మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బాల్య వివాహాలపై ప్రత్యేక నిఘా

**వనపర్తి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి):**
జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జిల్లా సంక్షేమ అధికారి కె. సుధారాణి ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివాహాలకు శుభ ఘడియలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి సూచించారు. గ్రామస్థాయిలో అనుమానాస్పద సమాచారం లభించిన వెంటనే స్పందించి బాల్య వివాహాలను అడ్డుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై, వివాహానికి సహకరించిన వారిపై, అలాగే వివాహం నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మమ్మ, హాజీరా బేగం, సూపర్వైజర్స్, డిసిపిఓ రాంబాబు, డిహెచ్ఈడబ్ల్యూ స్టాఫ్ సుమ, డిసిపియు సభ్యులు, డిడబ్ల్యూఓ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్స్ పంపిణీ

గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 05:విద్యనే మనిషి జీవితాన్ని మార్చేది.జోగులాంబ గద్వాల జిల్లా పూడూరు గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులకు పూడూరు గ్రామ స్థానిక యువ నాయకుడు వార్డు మెంబర్ ఎండి.రఫీ అదే స్కూల్లో చదువుకున్న వ్యక్తి మళ్ళీ అదే స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు గురువారం ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.రఫీ మాట్లాడుతూ,పదవ తరగతి విద్యార్థులంతా ఎగ్జామ్స్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలి.మాన స్కూల్ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పరీక్షలు రాసేటప్పుడు ఎలాంటి టెన్షన్స్,భయము లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుజ్జన్న, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు,స్కూల్ చైర్మన్ గ్రామ యువకులు పాల్గొన్నారు.



# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ దాడిని ఖండించండి.

## ఇజ్రాయెల్, అమెరికాతో భారత్ దౌత్య, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవాలి.





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 05 (ప్రజా జ్యోతి)**
ఆధిపత్యం కోసం ఇరాన్ పై అమెరికా ఇజ్రాయెల్ చేస్తున్నా యుద్ధ దురాక్రమణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో ట్రంప్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ అధ్యక్షత వహించగాసందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ఏ సలీం మాట్లాడుతూ పశ్చిమ ఆసియా పై, ఆయిల్ పై ఆధిపత్యం కోసమే ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ దాడులకు, యుద్ధానికి దిగింది. ఇది అత్యంత హేయమైన, అన్యాయమైన చర్య. ప్రపంచ ఆధిపత్య ధోరణి విధానం.ఇరాన్ అధ్యక్షుడు ఖుమేనీని 30 అధునాతన అయిల్ బాంబులతో హత్య చేసినట్లు ట్రంప్ ప్రకటించాడు. నిన్న వెనుజుల అధ్యక్షుడు మదురోనీ ఎత్తుక పోయి ఆ దేశాన్ని అదుపులోకి తెచ్చుకున్నారు. మొన్న గాజానీ మరణభూమిగా మార్చారు. ఇవ్వాళ ఇరాన్ పై ఉన్మాద దురాక్రమణకు పూనుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు ఎం కాలేశ్వర్, జయలక్ష్మి, బి యాదగిరి, బి.నరసింహ పాల్గొని మాట్లాడారుప్రపంచ వనరులు కొల్లగొట్టడానికి, ప్రపంచ వాణిజ్య, రాజకీయ, ఆర్థిక ఆధిపత్యం కోసం అమెరికా, దాని పెంపుడు జంతువు ఇజ్రాయెల్ మారణహోమం చేస్తూ... రక్తపు చేతులతో మానవత్వం, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నది. ఇది నగ్నమైన అమానుష చర్యలకు దొంగ ముసుగు మాత్రమే. నరహంతకులతో చేతులు కలుపుకొని, ఆలింగనాలూ భారత దేశం చేసుకోవడమే రక్త, నరహంతక చర్యలలో భాగం కావడమే. మోడీ, ట్రంప్, నేతన్యాహు తీవ్రమైన జాతి విద్వేష విధానాలలో, నరహంతక చర్యలలో అన్నతమ్ములుగా మారారు. ఇది మన దేశ పౌర సమాజంకు అవమానం.ఇరాన్ పై దాడిని జూ×(మీ)మాస్ లైన్ పార్టీ నారాయణ పేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. వెంటనే యుద్ధం ఆపాలని డిమాండ్ చేస్తున్నది. అంతర్జాతీయ సంస్థలు జ్యోకం చేసుకోవాలని కోరుతున్నది.నరహంతకులతో మోడీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలన్నీటిని రద్దు చేసుకోవాలని కోరుతున్నది. భారత్ లాంటి అలీన దేశం, ప్రజాస్వామిక దేశం ప్రపంచ హంతకులతో చేతులు కలుపుకోవడం దేశ ప్రజలందరినీ అవమానించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు చెన్నారెడ్డి డివిజన్ నాయకులు ప్రశాంత్, హాజీ మలాంగ్, నారాయణ, వెంకట్ రాములు, ఏ నరసింహ, అంజి, వెంకటేష్, సంతోష్, కథలప్ప,మైపాల్ పాల్గొన్నారు.

# గ్రామాలలో శాంతి భద్రత పరిరక్షణకు సర్పంచులు సహకరించాలి

## -కోస్గీ సీఐ సైదులు
## -ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం:మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్




మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి05:నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని సర్పంచులు,గ్రామ పెద్దలు,దేవాలయాల నిర్వాహకులతో కోస్గీ సీఐ సైదులు,మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతను కాపాడడంలో సర్పంచులు,గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నేరాల నివారణకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ,ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు.ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో దేవాలయాల వద్ద ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలకు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మద్దూర్ మండల వివిధ గ్రామ సర్పంచులు,మున్సిపల్ చెర్మాన్,కౌన్సిలర్లు గ్రామ పెద్దలు,దేవాలయాల నిర్వాహకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పొక్సో కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష

నాగర్ కర్నూల్ : మార్చ్ 05(ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు లో క్రైమ్ నెంబర్ 294/2024 పొక్సో మరియు 83/2024 ఖ/రా 96,64(1) బి.ఎన్.ఎస్,సెక్షన్ 3 =4 పొక్సో యాక్ట్ 2012 కేసులో నిందితుడిగా ఉన్న వనరాశి సుజిత్ కుమార్ అలియాస్ గణేష్ తండ్రి పెద్దఆంజనేయులు (21) కులం బుడగ జంగం వృత్తి కూలి స్వస్థలం సంజయ్ నగర్ కాలనీ శ్రీపురం రోడ్ నాగర్ కర్నూల్ టౌన్ మరియు మండలం,ఇతనికి ఫోక్సో కేసు సెక్షన్ 3 మరియు 4 లో 20 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 20,000 వేల రూపాయలు జరిమానా, కేసు 96 బి ఎన్ ఎస్ లో 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 10,000 రూ. జరిమానాను కర్నూల్ జిల్లా స్పెషల్ స్పెషల్ జడ్జి నసీం సుల్తానా విధించారు.ఈ కేసులో శిక్ష పడేలా ప్రతిభ చూపిన అప్పటి టౌన్ సీఐ కనకయ్య గౌడ్, ఎస్.ఐ గోవర్ధన్,ఎస్సై రమాదేవి,స్పెషల్ పి.పిదామోదర్ రెడ్డి,భరోసా లీగల్ అధికారి ఆఫీసర్ వి.గాయత్రి,కోర్టు మానిటరింగ్ అధికారి అభిషేక్ రెడ్డి,ఎస్సై కోటి,లిజనింగ్ ఆఫీసర్ జి.స్వామి,కోర్టుకానిస్టేబుల్స్ గుణశేఖర్,పిసి.నరేష్ తో పాటుసర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి,ఎస్సై గోవర్ధన్ లను జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రశంసించారు.

## మార్చ్ 8న అంబేద్కర్ జాతర కమిటీ ఎన్నిక



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 05 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ కళాభవనంలో 4 వ నూతన అంబేద్కర్ జాతర జిల్లా కమిటీ ఎన్నిక ఉంటుంది.మార్చి 8 ఆదివారం రోజు మధ్యాహ్నము 1 :00 గంటలకు ప్రతి మండలం నుండి దళిత ప్రజా సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నారాయణపేట అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు మహేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ మాధవ్ రమేష్ చంటి చిన్నికృష్ణ వడెప్ప రవి దుబాయ్ కృష్ణ పాండు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి నేటి నియోజకవర్గ పర్యటన వివరాలు



**నాగర్ కర్నూల్ : మార్చ్ 05ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి నేటి (శుక్రవారం) కార్యక్రమాలలో భాగంగా ఉదయం:08.00 గంటలకు తెల్కపల్లి మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో శ్రీ చెన్నరాయుడు గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు,8:30గంటలకు తెల్కపల్లి మండల కేంద్రంలోని శ్రీసాయి అగ్రిమార్ట్ డ్రిప్ షాప్ ను ప్రారంభిస్తారు, 09:30 గంటలకు క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి మరియు తాడూర్ మండలాలకు సంబందించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారు,10.30 గంటలకు క్యాంపు కార్యాలయంలో తిమ్మాజిపేట్,బిజినపల్లి మండలాల రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేస్తారు,11:00 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రిలో జరిగే నేషనల్ డెంటిస్ట్-డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు,11.30 గంటలకు డిగ్రీ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ పథకంలో భాగంగా,ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రాజ,దీజ,మైనార్టీ విద్యార్థులకు విడుదలైన ఫీజు రీయింబర్స్మెంట్ చెక్కులను అందజేస్తారు.మధ్యాహ్నం 01:00 గంటకు వంశీ కన్వెన్షన్ హాల్లో వివాహ వేడుకకు హాజరవుతారు.కావున ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనగలరని ఎమ్మెల్యే కోరారు.

## చల్లా వెంకట్రామిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాసు హనుమంతు నాయుడు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 05:**
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి







## -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ : మార్చ్ 05( ప్రజా జ్యోతి )
అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేసి,ప్రభుత్వానికి అప్పజెప్పాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను,గుత్తేర్లను ఆదేశించారు.గురువారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల,గన్యాగుల,పెద్ద ముద్దునూరు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను జిల్లా కలెక్టర్బాదావత్ సంతోష్ జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం నిర్మాణాలు ఉన్న గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్ అసంపూర్తిగా ఉన్న ఇళ్లపనులన్నింటినీ పూర్తిచేయాలని,ముఖ్యంగా ఇళ్ల పెయింటింగ్ పనులను పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట
హౌసింగ్ పిడి సంగప్ప,ఎంపీడీవో,సర్పంచులు ఉన్నారు.

# విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి: రవీందర్ రెడ్డి

### -కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్‌లో పేరెంట్స్ కమిటీ సమావేశం



**చిన్నంబావి, మార్చి 5 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్‌లో గురువారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం, హాస్టల్ పరిస్థితులపై తల్లిదండ్రులతో చర్చించారు.ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలు ఇంటికి వచ్చినప్పుడు వారి చదువును గమనిస్తూ ప్రోత్సహించాలని, తిట్టడం లేదా కొట్టడం కాకుండా మంచి మాటలతో ప్రోత్సహిస్తే వారు మరింత మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు.హాస్టల్ విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. తొమ్మిదో తరగతి విద్యార్థి దినేష్ హైదరాబాద్‌లో ఎస్‌సీఈఆర్‌టీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడని పేర్కొన్నారు. అలాగే వనపర్తిలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో రెండో స్థానం సాధించాడన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థి సాయి కుమార్ ఈఎల్‌టీఏ నిర్వహించిన జిల్లా స్థాయి ఇంగ్లీష్ ఉపన్యాస పోటీల్లో తృతీయ స్థానం పొందాడని తెలిపారు. ఇటీవల వనపర్తిలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో హాస్టల్ విద్యార్థుల బృందం ద్వితీయ స్థానం సాధించిందని చెప్పారు.విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యంపై కూడా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులు చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తారని తెలిపారు. సమావేశంలో తల్లిదండ్రులు, హాస్టల్ వర్కర్లు నరేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలకు అలర్ట్

**-అమల్లోకి కొత్త రూల్.. ఫొలో కాకుంటే దబ్బులు రావు..**
**-వీకేవైసీ కూడా తప్పనిసరి**
**-రెండు సార్లు ఫోటోలు తీసినప్పుడే హాజరు నమోదు**
**-లేకపోతే బిల్లులు నిలిచి అవకాశం**



**చిన్నంబావి, మార్చి 05 (ప్రజాజ్యోతి)**
ఉపాధి హామీ కూలీలకు ముఖ్య గమనిక. ఉపాధిహామీ పథకంలో కొత్త నిబంధన అమల్లోకి వచ్చింది. ఈ పథకంలో అక్రమాల జరగకుండా అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల అమల్లోకి తెచ్చింది.బిఇకపై ఉపాధిహామీ కూలీలకు ముఖ హాజరు (ఫేషియల్ అథెంటికేషన్)తప్పనిసరి చేసింది. మార్చి రెండో తేదీ నుంచి (సోమవారం) ఈ విధానం కచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ నూతన విధానం సోమవారం నుంచి అమల్లోకి రానుంది. గతంలో జాబ్ కార్డుల్లో ఒకరి పేరు ఉంటే.. మరొకరు ఉపాధిహామీ పనులకు వెళ్లే పరిస్థితి ఉండేది. అలాగే మస్టర్‌లో దొంగ సంతకాలు చేసిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ-కేవైసీ విధానం తీసుకువచ్చింది. ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి ఉపాధిహామీ కూలీకి ఈ-కేవైసీ తప్పనిసరి చేసింది. ఈ కేవైసీ పూర్తి అయితే అక్రమాలకు పూర్తిగా స్వస్తి పలకవచ్చనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీ తీసుకువచ్చింది. 2025 అక్టోబర్ నెలలో ఉపాధి హామీ కూలీలకు ఈకేవైసీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటి వరకు మెజారిటీ కూలీలకు ఈ ప్రక్రియను పూర్తిచేశారు.మరోవైపు కొత్త విధానం ప్రకారం ఉపాధి హామీ పనికి వెళ్లిన సమయంలో పనులు చేసే ప్రదేశంలో కూలీలకు ఒక ఐడీని క్రియేట్ చేస్తారు. ఫీల్డ్ అసిస్టెంట్, టీఏలు కూలీలకు మొదట ఫొటో తీస్తారు. పని పూర్తైన నాలుగు గంటల అనంతరం మరోసారి ఉపాధి హామీ కూలీల ఫోటోలు తీస్తారు. దీంతో పనులు పూర్తి చేసినట్లు సమాచారం అందుతుంది. వీటిలో ఏదీ మర్చిపోయినా ఉపాధి హామీ కూలీలకు బిల్లులు జమకావు. అయితే ఈ విధానం అమల్లో కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి.మారుమూల గ్రామాల్లో నెట్‌వర్క్ సిగ్నల్లు సరిగా లేనటువంటి పరిస్థితి. దీంతో ఫేషియల్ రికగ్నైషన్ విధానం అనేది కష్టతరంగా మారింది. అయితే పని ప్రదేశంలో ఉపాధిహామీ కూలీల ఫొటోలు తీయాలని.. ఆ తర్వాత సిగ్నల్ వచ్చే ప్రాంతానికి వెళ్లి యాప్‌లో అప్లోడ్ చేయాలని అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచిస్తున్నారు. ఉపాధిహామీ పథకం పనుల్లో పారదర్శకత కోసమే కొత్తగా ముఖ హాజరు విధానం తెచ్చినట్లు అధికారులు చెప్పున్నారు. ఈ విధానంతో ఉపాధి కూలీలకు వేతనాలు సకాలంలో అందుతాయని.. అలాగే ఉపాధిహామీ పథకం సిబ్బందికి చాలా సమస్యలు తగ్గిపోతాయని చెప్తున్నారు

# పరీక్షా కేంద్రాన్ని పరిశీలన చేసిన జిల్లా పరీక్షల నియంత్రణ కమిటీ సభ్యులు

**మల్దకల్ మార్చి 05(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం మొదటి సంవత్సరం మ్యాథ్స్ బి,జంతు శాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు సివెస్ నరసింహులు,డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మొదటి సంవత్సరంలో గురువారం జరిగిన పరీక్షలకు గాను మొత్తం 116 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 116 మంది హాజరైనట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాన్ని జిల్లా పరీక్షల నియంత్రణ కమిటీ సభ్యుడు దేవేందర్ రెడ్డి పరిశీలించి ప్రశాంతంగా జరుగుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం తెలిపారు.

## పోచమోని బిచ్చమ్మకు నివాళులు

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రానికి చెందిన పోషమోని బిచ్చమ్మ బుధవారం రోజు అకస్మాత్తుగా మరణించారు ఆమె మృతి పట్ల గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు బిచ్చమ్మ మృతి వార్త తెలుసుకున్న మండల అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ భర్త వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు వార్డు మెంబర్లు వారి నివాసానికి వెళ్లి భౌతికయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరితో ఆప్యాయంగా నిలయ మనిషి వ్యక్తిగా పేరు పొందాలని తెలిపారు ఆమె మృతి గ్రామానికి తీరని లోటు అని పేర్కొన్నారు వారికి ఇద్దరు కుమారులు పోచమోని పెద్ద రాముడు పోచమోని చిన రాముడు ఉన్నారు తల్లి మృతి పట్ల కుటుంబ సభ్యులు బంధువులు విషాదంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు సుద్దల తిరుపతయ్య సుబ్రహ్మణ్యం చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపి వెంకటరెడ్డి రవీందర్ రెడ్డి పాము రాజశేఖర్ క్యాతం కురుమయ్య బాలపిరు మద్దిలేటి జుర్రు కృష్ణయ్య రఘు బలరాం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు



# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత




వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని తూముకుంట కొత్త బ్రిడ్జి నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 9 ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ కె.రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తూముకుంట కొత్త బ్రిడ్జి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను స్థానిక పోలీసులు వెళ్లి ఒక ఇసుక ట్రాక్టర్8 కాళి ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై కె రాణి తెలిపారు ఇసుక అనుమతి లేకుండా ఎవరైనా తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.